క్లుప్తంగా

ఆశ్రమానికి చేయూత

మామునూరు: వరంగల్ తిమ్మాపురం రోడ్డు లక్ష్మీపురంలోని న్యూ లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలబాలికల ఆశ్రమాన్ని టీజీఎస్పీ బెటాలియన్ సిబ్బంది శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులకు నిత్యావసర సరుకులు, పండ్లు, స్కూల్ బ్యాగులను కానిస్టేబుళ్లు అందజేశారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 9మందికి జైలు

కాజీపేట: కాజీపేట పట్టణంలో ఇటీవల డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 9 మందికి రెండు రోజుల పాటు జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి ఫాతిమా చిన్నప్ప తీర్పునిచ్చారు. స్థానిక ట్రాఫిక్ సీఐ నాగబాబు కథనం ప్రకారం పట్టణంలో తనిఖీలు చేపట్టగా మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడుపుతూ 9 మంది ట్రాఫిక్ సిబ్బందికి పట్టుబడ్డారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలపై వారందరికి పోలీస్ ప్రధాన కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. గుగులోతు రాజు, బొంత అశోక్, ఆడకట్టు సాయికుమార్, కూస రాజు, సట్ల రాజు, కూరపాటి కరుణాకర్, ఓర్సు రాజు, బోయిని శ్రీశైలం, బడే శివకుమార్‌కు జైలుశిక్షను న్యాయమూర్తి ఖరారు చేశారు. వారిని పరకాల సబ్‌జైలుకు పంపించినట్లు సీఐ వివరించారు.

నేడు బీఆర్‌ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమావేశం

హన్మకొండ: బీఆర్‌ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఉదయం నిర్వహించనున్న కార్యక్రమానికి మాజీ చైర్మన్లు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ అనుబంధ సంఘాల సభ్యులు, బీఆర్‌ఎస్వీ ప్రతినిధులు, పార్టీ బూత్ కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రేపు పబ్లిక్ గార్డెన్‌లో ప్రకృతి గ్రామీణ ఉత్పత్తుల సంత

హన్మకొండ చౌరస్తా: ఈనెల 13వ తేదీన హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్‌లో గ్రామ భారతి, ప్రకృతి జీవన్ వికాస్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రకృతి గ్రామీణ ఉత్పత్తుల సంతను ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ భారతి బాధ్యుడు ఆకుతోట రామారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంచి ఆహారం, ఆరోగ్యం కల్పించే సంకల్పంతో ప్రతినెలా సంతను గ్రామభారతి స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తోందని వివరించారు. ప్రకృతి రైతులు, ఉత్పత్తిదారులు పంటలు, వస్తువుల జాబితా తెలుపుతూ వారి వస్తువులను వారే సొంతంగా విక్రయించేకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 7గంటల వరకు నిర్వహించే సంత ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ హాజరవుతారని పేర్కొన్నారు. స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలనుకునే వారు వివరాలకు 99494 37844 నంబర్‌లో సంప్రదించాలని ఆకుతోట రామారావు కోరారు.

చలివేంద్రం ప్రారంభం



ఖిలా వరంగల్: వరంగల్ గవిచర్ల క్రాస్ రోడ్డులో గంట రవికుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో బాటసారులు, ప్రయాణికుల దాహార్తిని చలివేంద్రాలు తీరుస్తాయని అన్నారు. ఈక్రమంలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కర్నె రవీందర్, తాళ్లపల్లి అర్జున్, బోరిగం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్కూల్ ఏర్పాటుపై హర్షం

కాజీపేట: రాష్ట్రంలో పోలీస్ స్కూల్ ఏర్పాటు చేయడం హర్షనీయమని బీసీ టీచర్స్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి అన్నారు. కాజీపేట ట్రిపుల్ ఎస్ కాంప్లెక్స్ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రతాపరమైన విధుల్లో నిత్యం తీరిక లేకుండా గడిపే పోలీసు కుటుంబాల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి అత్యున్నత ప్రమాణాలతో కూడిన పోలీస్ స్కూల్ ఏర్పాటుకు అనుమతినివ్వడం సంతోషకరమని పేర్కొన్నారు.

ఎస్‌బీఐ సందర్శన

ఖిలా వరంగల్: ఫోర్ట్ రోడ్డులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను రంగశాయిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కామర్స్ విద్యార్థులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఖాతాల నిర్వహణ, విద్యా, వ్యక్తిగత, గృహ రుణాలు, టెక్నికల్ సమస్యలు, బ్యాంక్ నిల్వలు, వడ్డీ రేట్లు, బ్యాంక్ అంశాలపై విద్యార్థులకు బ్యాంకు మేనేజర్ రఘుకుమార్ అవగాహన కల్పించారు.

మహాత్మా జ్యోతిబాపూలేకు నివాళి

సమాజ బాగు కోసం, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, విద్యావ్యాప్తికి కృషి చేసిన సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే అని పలువురు కొనియాడారు. శుక్రవారం పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమానత్వం కోసం పోరాడిన పూలే సేవలు మరువలేనివని గుర్తుచేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



డీసీసీ భవన్‌లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి, తదితరులు



హనుమకొండ కలెక్టరేట్‌లో జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న డీఆర్‌ఓ వైవీ.గణేశ్



నిట్‌లో పూలే జయంతిలో అధ్యాపకులు, విద్యార్థులు



జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు, సిబ్బంది



బీఆర్‌ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో మధుసూదనాచారి, వినయ్‌భాస్కర్, నాయకులు



పూలే జయంతి సందర్భంగా కాశిబుగ్గ చౌరస్తాలో పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు



హనుమకొండలోని ఆర్‌సీటీపీ కార్యాలయంలో అసోసియేషన్ బాధ్యులు, మాజీ ఎంపీ సీతారాం



కాజీపేట రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణంలో పూలే జయంతిలో పాల్గొన్న నాయకులు



రంగశాయిపేట పీహెచ్‌సీ కేంద్రంలో పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న వైద్య సిబ్బంది



కాజీపేటలో జ్యోతిబాపూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



కేయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



హనుమకొండలోని ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి, అధ్యాపకులు, విద్యార్థులు



దేశాయిపేట సీకేఎం కళాశాలలో పూలే జయంతి వేడుకల్లో అధ్యాపకులు



కరీమాబాద్‌లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న స్థానికులు

సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తా..

కేయూ క్యాంపస్: యూనివర్సిటీలోని కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. కాకతీయ యూనివర్సిటీలోని కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ క్యాంపస్‌లో ర్యాలీ నిర్వహించి పరిపాలన భవనం వద్ద శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అక్కడికి చేరుకుని వారిని ఉద్దేశించి మాట్లాడారు. అలాగే, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్‌రెడ్డి పరిపాలన భవనం వద్ద చేరకుని కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను కలిసి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కేయూ కోఆర్డినేషన్ కమిటీ నేతలు డాక్టర్ కరుణాకర్ రావు, డాక్టర్



ప్రొఫెసర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని

శ్రీధర్‌కుమార్ లోథ్, డాక్టర్ సాదు రాజేష్, మాదాసి కనుకయ్య, సతీష్, నిరంజన్, ఆశీర్వాదం, సంకినేని వెంకట్, ఫిరోజ్, భిక్షపతి, జూల సత్య, నాగయ్య, గడ్డం కృష్ణ, సూర్యనారాయణ, కవిత, శ్రీదేవి, వీణ, సునీత, సుచరితపాల్, సుజాత, శ్రీలత, బ్లెస్సీ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న శ్రీలత, మహిళలు

ఖిలా వరంగల్: పోషణ పక్షం సందర్భంగా వరంగల్ కరీమాబాద్, కాశిబుగ్గ తిలక్‌రోడ్డులోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సర్వోదయ సంస్థ, సఖి సెంటర్, మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మహిళల రక్షణ చట్టాలపై శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సఖి సెంటర్ నిర్వహకురాలు శ్రీలత మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణ, భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని గుర్తుచేశారు. బాధిత మహిళలు, బాలికలు ఆపద సమయంలో 100, 181, 1098, 14567 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. బాధిత మహిళలకు ఉచిత కౌన్సెలింగ్, పోలీస్, న్యాయ, వైద్య సహాయం, తాత్కాలిక వసతి కల్పించనున్నట్లు తెలిపారు. 24 గంటల పాటు సఖి సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం సఖి సేవల వాల్‌పోస్టర్లను ఆవిష్కించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మాధవి, వెంటేశ్వరి, రేహనా, కవిత, శ్రీలత, కవిత, స్వప్న పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

వరంగల్: గర్భిణులు కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు లాంటి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జక్కుల లావణ్య సూచించారు. 14వ డివిజన్ సుందరయ్య నగర్‌లో పోషణ పక్షం సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులకు మొదటి వేయి రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు. గర్భం ధరించినప్పటి నుంచి పిల్లలకు రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఆహారంలో మునగాకు ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లత, రత్నశ్రీ, శోభారాణి, ఆయాలు స్వరూప, రమ, మహిళలు పాల్గొన్నారు.



పోషణ పక్షం సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లు

'మా బతుకుదెరువును కూల్చొద్దు'



ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న చిరు వ్యాపారులు

హన్మకొండ చౌరస్తా: రోడ్డుకు ఇరువైపులా ఉన్న డబ్బాలను తొలగించొద్దని, తమ బతుకుదెరువును కూల్చొద్దని పలువురు చిరు వ్యాపారులు వేడుకున్నారు. ఈమేరకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరాభివృద్ధిలో భాగంగా కేయూ సమీపంలోని డబ్బాలను తొలగిస్తామని మున్సిపల్ అధికారులు హెచ్చరించారని చిరు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ జీవనాధారమైన డబ్బాలను తొలగించకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే.. అన్యాయం జరగకుండా చూస్తానన్నారు. డబ్బాల తొలగింపు కార్యక్రమాన్ని నిలిపివేయాలని మున్సిపల్ అధికారులకు ఫోన్‌లో సూచించారు.

కమిషనరేట్‌లో వృద్ధుల విభాగం ఏర్పాటు చేయాలి

హసన్‌పర్తి: పోలీసు కమిషనరేట్‌లో వృద్ధుల విభాగం ఏర్పాటు చేయాలని గోపాలపురం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను శుక్రవారం కలిసి సన్మానించారు. అనంతరం, వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను సీపీ దృష్టికి తీసుకెళ్లారు. తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతీ పోలీస్‌స్టేషన్‌లో వృద్ధ మిత్ర స్వచ్ఛంద కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు తేరాల యుగంధర్, లక్ష్మీనారాయణ, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



సీపీని సన్మానిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

'ఏఎన్‌ఎం'లను క్రమబద్ధీకరించాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

హన్మకొండ చౌరస్తా: గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలలో పోస్టు మెట్రిక్, ప్రీమెట్రిక్ హాస్టళ్లలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఏఎన్‌ఎంలను క్రమబద్ధీకరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి డిమాండ్ చేశారు. హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఏఎన్‌ఎంల విస్తృత స్థాయి సమావేశాన్ని శ్వేత అధ్యక్షతన హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సీఐటీయూ నేతలు కాసు మాధవి, రాగుల రమేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో ఏడేళ్లుగా సుమారు ఐదు వందల మంది ఔట్ సోర్సింగ్ ఏఎన్‌ఎంలు పనిచేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వైద్య, ఆరోగ్య సేవలందిస్తున్నారని గుర్తుచేశారు. అనంతరం ఆయా జిల్లాల నూతన కమిటీలను ఎన్నుకున్నారు.

'పేదల మదిలో పెద్దన్న మోదీ'

దేశాయిపేట: ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తూ వారి మనస్సులో పెద్దన్నగా ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. దేశాయిపేట 12వ డివిజన్ వినాయక వీధిలోని సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో బీజేపీ నాయకులు శుక్రవారం సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో నాయకులు కుసుమ సతీష్, బాకం హరిశంకర్, కనుకుంట్ల రంజిత్, రఘునారెడ్డి, కుమార్, దీన్‌దయాళ్, వెంకటేష్, సూరజ్ గౌడ్, విప్ప సుధాకర్, రాజు, సతీష్, శ్రీనివాస్, యుగేందర్ పాల్గొన్నారు.

అయ్యప్పకు నైవేద్యాల సమర్పణ



ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేటలోని ప్రతాప్‌నగర్‌లో ఉర్సు నాగమయ్య కుటీరం అయ్యప్ప భక్త మండలి చైర్మన్, గురుస్వామి బత్తిని సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి జయంతిని శుక్రవారం నిర్వహించారు. నాగేంద్రస్వామి ప్రధాన పూజారి శ్రీరాం శర్మ నేతృత్వంలో ఉదయాన్నే అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అనంతరం స్వామికి 18 రకాల నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

అధ్యాపక నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వం చేపట్టబోయే అధ్యాపక నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం బాధ్యులు కోరారు. ఈమేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డిని హైదరాబాద్‌లో శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యుడు డాక్టర్ తిరుణహరి శేషు మాట్లాడుతూ జీఓ నంబర్ 21లో పలు మార్పులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు డాక్టర్ దేవోజీనాయక్, నరేందర్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సంఘం బాధ్యులు

టెన్త్ స్పాట్ రెమ్యునరేషన్ చెల్లించాలి



వినతిపత్రం అందజేస్తున్న యూటీఎఫ్ బాధ్యులు

విద్యారణ్యపురి: గత రెండేళ్లుగా టెన్త్ స్పాట్ విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో రెమ్యునరేషన్ చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సీహెచ్.రవీందర్‌రాజు, బాధ్యులు కోరారు. ఈమేరకు ఫాతిమా హైస్కూల్‌లో డీఈఓ వాసంతిని శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే గత సంవత్సరంలో కేజీబీవీ సీఆర్‌టీల రెమ్యూనరేషన్ కూడా చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు శ్రీనివాస్‌రావు, రజని, లింగారావు, నవీన్‌కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వంట గ్యాస్ ధరలు తగ్గించాలి

ఖిలా వరంగల్: కేంద్ర ప్రభుత్వ పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. ఈమేరకు వరంగల్ ఆర్టీఏ జంక్షన్‌లో సీపీఎం ఆధ్వర్యంలో కట్టెల పొయ్యితో వంట చేస్తూ శుక్రవారం నిరసన తెలిపారు. వంటగ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సాంబమూర్తి, మంజుల, ఉదయశ్రీ, స్వాతి, రజియా, రజిని, షమీనా, మల్లయ్య, బద్రి, యాకోబు, రవి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



వంట చేస్తూ నిరసన తెలుపుతున్న నాయకులు

డెవలప్‌మెంట్ ప్రోగ్రాం బ్రోచర్ ఆవిష్కరణ



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వీసీ, రిజిస్ట్రార్, తదితరులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఆన్ ఎమెర్జింగ్ రీసెర్చ్ ట్రెండ్స్ ఇన్ ఏఐ మెషిన్ లెర్నింగ్ అండ్ సెమీ కండక్టర్ టెక్నాలజీపై మే 5నుంచి 16వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈమేరకు సంబంధించిన బ్రోచర్‌ను కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమణ, అదనపు పరీక్షల నియంత్రణాధికారులు డాక్టర్ ఆసిం ఇక్బాల్, డాక్టర్ నాగరాజు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

డీఎస్సీ నియామకాలపై విచారణ జరపాలి

కాజీపేట: రాష్ట్రంలో టీచర్ల నియామకానికి సంబంధించిన డీఎస్సీ -24 స్పోర్ట్స్ కోటా నియామకాల్లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం వెంటనే విచారణకు ఆదేశించాలని బీజేపీ 62వ డివిజన్ అధ్యక్షుడు మేకల శ్రావణ్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. కాజీపేట మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీఎస్సీ పోస్టుల ఎంపికపై నిరుద్యోగ యువతలో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని సూచించారు. లేకుంటే తిరిగి నూతన ప్రక్రియ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

రైల్వే కుటుంబాలకు తాగునీరు రావడం లేదు

కాజీపేట రూరల్: కాజీపేట డీజిల్‌కాలనీ రైల్వే క్వార్టర్స్‌లలో నివాసముంటున్న రైల్వే కార్మిక కుటుంబాలకు తాగునీరు రావడం లేదని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డీజిల్ బ్రాంచ్ నాయకులు తెలిపారు. ఈమేరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు, డీజిల్ షెడ్ సీనియర్ డీఎంఈ వెంకటకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు రైల్వే మజ్దూర్ యూనియన్ డీజిల్ బ్రాంచ్ సెక్రటరీ పాక వేదప్రకాష్, చైర్మన్ జానీమియా తెలిపారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

హసన్‌పర్తి: విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి సూచించారు. కిట్స్ స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) 2021 - 2025 వీడ్కోలు సమావేశం శుక్రవారం జరిగింది. అనంతరం సాక్‌లో చురుగ్గా పాల్గొన్న విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ శ్రీలత, ప్రొఫెసర్ నరసింహారావు, ప్రొఫెసర్ ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో లలితాయాగం ప్రారంభం

హన్మకొండ కల్చరల్: వరంగల్ ఎంజీఎం ఎదురుగా ఉన్న రాజరాజేశ్వరి దేవి దేవాలయంలో నాలుగు రోజుల పాటు జరగనున్న లలితాయాగం శుక్రవారం ప్రారంభమైంది. ఆలయ అర్చకుడు ఎల్లంభట్ల లక్ష్మణశర్మ ఆధ్వర్యంలో ఉదయం 6గంటల నుంచి రాత్రి 8గంటల వరకు పూర్వంగం, అగ్నిప్రతిష్ఠ, తిథి నిత్యహోమాలు, లలితాహోమం, దశ విధహారతులు నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. పూజా కార్యక్రమాలను ఆలయ చైర్మన్ వద్దిరాజు వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.


25 నుంచి ఎస్‌ఎఫ్‌ఐ మహాసభలు

కేయూ క్యాంపస్: ఈనెల 25, 26, 27వ తేదీల్లో ఖమ్మంలో జరగనున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ కేయూ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్ పిలుపునిచ్చారు. ఈమేరకు కేయూ మొదటి గేట్ వద్ద పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహేష్, ప్రశాంత్, వరకుమార్, మంగేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

14న జార్జిరెడ్డి వర్ధంతి

కేయూ క్యాంపస్: పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఈనెల 14న జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఉదయం కాకతీయ యూనివర్సిటీలో మార్నింగ్ వాక్ నిర్వహించనున్నట్లు పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్‌కుమార్, అధ్యక్షుడు బాలు తెలిపారు. ఈమేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కేయూలోని గెస్ట్ హౌజ్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో బాధ్యులు వంశీకృష్ణ, కావ్య, పవన్‌కళ్యాణ్, ఆదిత్య, అనూష, గణేష్, సాధన తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



కాజీపేట: బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పార్టీ 62వ డివిజన్ అధ్యక్షుడు మేకల శ్రావణ్ కుమార్ సూచించారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సీనియర్ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలతో సోమిడిలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవాలని అన్నారు. కాయిత రాజుకుమార్ యాదవ్, చిర్ర నర్సింగ్‌గౌడ్, పాక చంద్రప్రకాశ్, మోడెం రాజేష్‌గౌడ్, సుంచు ప్రశాంత్, చిరంజీవి, కుమ్మరి రాజకుమార్, రంచనాల వికాస్, మెరుపుల మొగిలి, వరికోలు వీరేందర్, నాగరాజు, ఉదయ్, కృష్ణసాయి పాల్గొన్నారు.